నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | జూన్ 17, 2024 | www.navatelangana.com

కొత్త కలెక్టరుకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్ విజయేంద్రకు పూల బోకేన్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




ఎస్సీ స్టడీ సర్కిల్ ,సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబ్ నగర్

రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారా హిల్స్, హైదరాబాద్ నందు నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు 10 నెలల ఉచిత శిక్షణకు ఉమ్మడి జిల్లా నందు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 100 మందిని రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. అభ్యర్థులు జనరల్/ ప్రొఫెషనల్ డిగ్రీ నందు ఉత్తీర్ణులై, వారి తల్లి తండ్రుల వార్షిక ఆదాయం 3.00 లక్షలకు మించరాదని తెలిపారు. దరఖాస్తును వెబ్ సైటు http//tsstudycircle.co.in నందు చేసుకోగలరు.ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 17 నుండి జులై 10 వరకు స్వీకరించనున్నట్లు.. ప్రవేశ పరీక్ష జులై 21 న హైదరాబాద్ నందు ఉంటుందని తెలిపారు.పూర్తి వివరాలకు నోటిఫికేషన్ వెబ్సైటు నందు http://tsstudycircle.co.in చూడగలరు.ఇతర వివరాలకు 040 23546552, 9885929862 , 8977340006 నెంబరును సంప్రదించగలరని ఆయన ఈ ప్రకటన లో తెలిపారు.

విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలలకు మొగ్గు..?

- ప్రవేశ పరీక్ష కోసం రుసుమే..
- నర్సరీ నుంచి ఎల్‌కేజీ వరకూ డొనేషన్ రూ. 60 వేలు
- ముక్కు పిండి వసూలు చేస్తున్న యాజమాన్యాలు
- ఆందోళనలో తల్లిదండ్రులు
- ఫీజులను నియంత్రణ చేసే అధికారం మాచేతుల్లో లేదు: మహబూబ్‌నగర్ జిల్లా డీఈఓ



కార్పొరేటు స్థాయిలో రంగుల భవనాలు తప్ప అఆలు రావు... ఎక్కాలు ఎక్కవు. ఎబీసీడీలు రావు.అయినా..ప్రయివేటులో విద్యార్థుల నుంచి లక్షలు వసూలు చేస్తున్నారు.ప్రవేశ పరీక్ష ,యూనిఫాం,టై, పుస్తకాలు నుంచి బస్సు కోసం ఫీజులు చెల్లించాల్సిందే. అయినా మూడో తరగతి పూర్తయినా... వీరికి ఓనమాలే సక్కగా రావంటే ఆశ్చర్యం కల్గిస్తోంది.ప్రయివేటు మోజులో పడి లక్షలు నష్టపోతున్న తల్లిదండ్రులు ప్రయివేటు మోజును వీడటం లేదు.మొన్న జరిగిన పదోతరగతి పరీక్ష ఫలితాలు చూస్తే...ప్రయివేటు కంటే ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రయివేటులో ఏ తీరుగ విద్యను బోధిస్తున్నారే మనకు తెలుస్తోంది. ప్రయివేటు పాఠశాలలపై అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎక్కడైనా అవినీతి జరిగితే ప్రభుత్వ అధికారులకు చెబితే... చర్యలు తీసుకోవడం మామూలుగా మనకు తెలుసు. విద్యావిభాగంలో మాత్రం ఇది జరగదు. ప్రయివేటు యాజమాన్యాలు వసూలు చేసే ఫీజులపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణపై మీఆజమాయిషీ ఏమీ లేదా అని ప్రశ్నిస్తే మాత్రం మాకు ఫీజుల నియంత్రణ గురించి సమాచారం లేదు.అడ్మిషన్ కోసం వెలితే... పరీక్ష నిర్వహణ కోసం ప్రతి విద్యార్థి నుంచి రూ.500లు, ఆతర్వాత అడ్మిషన్ ఫీజు రూ.5వేలు వసూలు చేస్తారు. ఆతర్వాత ఒకటో తరగతికి పాఠశాల ఫీజుల కింద 40 వేలు, బస్సు ఫీజు కింద 24 వేలు, వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఇక బట్టల కోసం రూ. 10 వేలు, పుస్తకాల కోసం ఐదు వేలు,పాఠశాల నిర్వహణ కోసం ప్రతి యేటా కొంత ఫీజు వసులు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రయివేటులో చదివే విద్యార్థులు ఫీజుల భారాలతో కొంత మంది విద్యార్థుల ఉన్నత చదువులకు దూరమౌతున్నారు. ఉమ్మడి జిల్లాలో కార్పోరేటు స్థాయిలో సెంటర్ సెలబస్, రాష్ట్ర సెలబస్‌ను చెప్పే కార్పోరేటు పాఠశాలలున్నాయి. నాగర్‌కర్నూల్‌లో 15, వనపర్తిలో8, గద్వాలలో 6, నారాయణపేటలో 5,మహబూబ్ నగర్‌లో 16 పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల యాజమాన్యాలు ఈ ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థి తులను బట్టీ ఫీజులను ఏర్పాటు చేయాల్సింది. ముఖ్యంగా తల్లిదండ్రులు జిల్లా అధికారి, పాఠశాల మేనేజ్‌మెంటుతో ఒక కమిటీ వేసి ఫీజుల నియంత్రణ చేయాలి. ఈవిషయంపై అనేక సార్లు తల్లిదండ్రులు కోరినా...కమిటీ వేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా నియంత్రణ కమిటీ పర్యవేక్షణలో ఫీజులను నిర్ణయించాలని విద్యార్థి సంఘాల నాయకులు కొరారు.



ఫీజుల నియంత్రణపై మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదు

ప్రయివేటు పాఠశాలల ఫీజుల నియంత్రణపై మాకు ఎటువంటి ఆదేశాలు రాలేదు.

ముఖ్యంగా పాఠశాలల గురించి ప్రభుత్వం నుంచి మాకు సమాచారం రాగానే కమిటీ వేస్తాం. ఫీజుల నియంత్రణపై చర్యలు తీసుకుంటాం.ముఖ్యంగానిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే... చర్యలు తీసుకోవాలి.

రవింధర్ డీఈఓ, మహబూబ్‌నగర్ జిల్లా .



కార్పొరేటు పాఠశాలల ఫీజులను నియంత్రణ చేయాలి

జిల్లా కేంద్రంలో కార్పోరేటు పాఠశాల పేరుతో దోపిడీ చేస్తున్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులను బట్టి ఫీజులను నిర్ణయించాలి. లేనిచో విద్యార్థుల చేత ఆందోళన చేపడతాం.

భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌నగర్



జిల్లా కలెక్టర్‌గా బి.విజయేంద్ర బోయిని

- కలెక్టర్ కు స్వాగతం పలికిన రెవెన్యూ
- అదనపు కలెక్టర్‌లు,పలు శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గా బి. విజయేందిర బోయి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లాకు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు అర్.బి.అతిథి గృహం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ,అదనపు ఎస్.పి.రాములు,అర్‌డిఓ నవీన్ స్వాగతం పలికారు. అనంతరం నేరుగా జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఛాంబర్లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎస్.మోహన్ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ,డి.పి.అర్. ఓ శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి.డి.పాండు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఏ.నటరాజ్,వివిధశాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌కు పూల బొకేలు అందించి సాదరంగా కలిశారు. అనంతరం తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు, సోమవారం బక్రీద్ పండుగ సందర్బంగా ఏర్పాట్ల పై సమీక్షించి సూచనలు చేశారు.

విద్యార్థినిలు కష్టపడి చదువాలి

- వృత్తి తో పాటు లైఫ్ స్కిల్స్ నేర్చుకోవాలి
- కలెక్టర్‌గా బి.విజయేంద్ర బోయిని



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రభుత్వ హాస్పిటల్ సంక్షేమ గృహాల్లో ఉండి చదువుకుంటున్నాం విద్యార్థినీలు కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర అన్నారు. ఆదివారం కస్తూరిబా బాలికా విద్యాలయం(మైనార్టీ) సందర్శించారు. విద్యార్థినిలు కష్టపడి చదవాలని,కష్టపడి చదివితేనే ఉన్నత విద్య నభ్యసించి ఆసక్తి ఉన్న రంగం లో జీవితం లో స్థిరపడాలని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ కెజీబీవీ మహబూబ్‌నగర్ అర్బన్ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థినిలు సంఖ్యప్రస్తుతం అడ్మిషన్ ల గురించి,పరీక్షలలో ఫలితాలు గురించి స్పెషల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారుమొదటి, రెండవ సంవత్సరం కలిపి 160 సీట్లకు గాను 80 మంది ఉన్నారని,మొదటి సంవత్సరం లో అడ్మిషన్ లు జరుగుతున్నట్లు తెలిపారు. కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎంపిసి.,బైపిసి తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. మొదటి సంవత్సరం లో సాధించిన మార్కులు,విద్యార్థినీ లు తాము భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు అని అడిగారు పలువురు విద్యార్థినిలు ఐఏఎస్.,ఐపిఎస్.,బ్యాంకింగ్,సాఫ్ట్ వేర్,లెక్చరర్ తదితర ఉద్యోగాల్లో స్థిరపడాలని చదువుతున్నట్లు తెలిపారు. కష్టపడి చదివితే నే తాము ఎంపిక చేసుకున్న వృత్తి, ఉద్యోగం లో బాగా స్థిర పడ వచ్చని, జీవితంలో ఎవ్వరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడాలని అన్నారు.చదువు తో పాటు లైఫ్ స్కిల్స్ ఆత్మ రక్షణ, కంప్యూటర్ బేసిక్స్,టైపింగ్,డ్రైవింగ్ లాంటి నైపుణ్యాలు కలిగి ఉండాలని అన్నారు. తమ ఆరోగ్యంపై పై శ్రద్ధ వహించాలని,బలవర్ధకమైన పోషక ఆహారం తీసుకోవాలని అన్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థినిలు ఆటలు ఆడుకునే విధంగా పరిశుభ్రం చేయాలని అన్నారు.పక్కనే ఉన్న కె.జి.బి. వి (మైనార్టీ బాలికలు)ను సందర్శించి10 వ తరగతి విద్యార్థినిలతో మాట్లాడారు. బాగా చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు.అనంతరం వంట గదిని పరిశీలించి ఆహారం మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్,కెజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శంకరమ్మ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిత్యం శ్రమించే నిస్వార్థ శ్రామికుడు 'నాన్న'

- ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు..

నవతెలంగాణ -మదనాపురం

నిత్యం శ్రమించే నిస్వార్థ శ్రామికుడు నాన్న అని చిన్నారులు అన్నారు. మదనాపురం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం ఫాదర్స్ డేను చిన్నారులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు తమ తండ్రులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు మన గెలుపే తన లక్ష్యంగా జీవితాన్ని నిలబెట్టేందుకు నాన్న ఎంతో శ్రమిస్తారని కొనియాడారు.అనంతరం వారి ఎదుగుదలకు ఉపయోగపడ్డ తండ్రుల సేవలను గుర్తించి పలు అంశాలపై వివరించారు.

కర్రోళ్ల భాస్కర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా గోపాలపేట గ్రామానికి చెందిన బోడోల్ల బంద్ అన్న అలివేలు కూతురు వివాహాన్ని అదే గ్రామానికి చెందిన కర్రోల్ల స్వప్న భాస్కర్ తన సొంత ఖర్చులతో వివాహం జరిపించారు. ఇందుకు వారి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాప చెట్టు ఓంకార్ బాలచంద్రయ్య, లక్ష్మణ్, కుంకి రమేష్, నాగరాజు, పాల్గొన్నారు



సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల పరిస్థితి దుర్భరంగా ఉందని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.ఆదివారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ కార్యాలయంలో డి వెంకట్ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయని,అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జూలై మాసంలో ఆరవ తేదీ నుంచి దశలవారీగా పోరాటం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2016 కంటే ముందు మెస్‌చార్జిలు 950 రూపాయలు నాటి నుంచి సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల మెస్ చార్జీలు పెరగలేదన్నారు. పెరిగే ధరలకు అనుగుణంగా, హాస్టల్ విద్యార్థుల మెజార్జీలు 2000 రూపాయలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బియ్యం ఉప్పు పప్పు, గుడ్లు, కూరగాయల ధరలు, పెరగడం, వాటిపై జీఎస్టి విధించడం వల్ల ధరలు ఆకాశానికి అంటినాయి. హాస్టల్ విద్యార్థులకు మెరుగైన భోజనం అందడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలన్నారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలు, 40 సంవత్సరాల నుంచి, బాలికలకు 75 రూపాయలుబాలురకు 62,రూపాయలు ఇస్తున్నారు.40 సంవత్సరాల నుంచి హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు పెరగలేదు. సబ్బులు, నూనె ధరలు బాగా పెరిగాయన్నారు.కావున కాస్మెటిక్ చార్జీలు 200 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.సంక్షేమహాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారంఅయ్యేవరకు జులై నుంచి ఆగస్టు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహించినట్లు వారు తెలిపారు .ఈ సమావేశంలో కేవీపీ ఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు,మాణిక్యంరాజు, లక్ష్మీదేవి, జిల్లా నాయకులు వెంకట్ రాములు, బాలరాజు, ఆది విష్ణు, సత్యం, టంకర రాములు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకంలో అపోహలు వద్దు..

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి


నవతెలంగాణ - ఊరుకొండ



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే విద్యుత్ బిల్లులు 200 యూనిట్ల వరకు ఉచితంగా అందజేస్తుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ పక్క నెరవేరు తుందని.. గృహజ్యోతి పథకం అమలు విషయంలో తెలంగాణ ప్రజలు ఎలాంటి అపోహలకు పోకూడదని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆరు గ్యారంటీల అమలు కూడా చేస్తుందని.. హామీల అమలులో ఆలస్యమైన ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారు విద్యుత్ బిల్లు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న క్రమసంఖ్యను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఊరుకొండ మండల అభివృద్ధిలో స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి.. సహాయ సహకారాలు అందించి అండగా నిలబడతారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

10 వేల మందికి ఉద్యోగ రూపకల్పనే లక్ష్యం

- ఉచిత కంటి ఆపరేషన్ ఏర్పాటు
- యువతకు ఉపాధి కోసమే ఈనిర్ణయం
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యత పౌండేషన్ చైర్మెన్ కల్వకుర్తి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

18 ఏళ్ల పైబడిన యువత ఉపాధి లేకుండా ఉండరాదు. వారికోసం ఈ ఏడాదిలో 10 వేల మందికి ఉద్యోగాల రూపకల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను. గత ఏడాదిలోనే నేను స్కిల్ డెవలప్ మెంటు కోసం యువతకు శిక్షణకు తోడ్పాటు అందించాను. ఉద్యోగాలతో పాటు శంకర నేత్రాలయ, ఐక్యతాపౌండేషన్ వారి సౌజన్యంతో కంటి శుక్లపరిక్షలు నిర్వహించనున్నామని ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామాలల్లో మనం చూస్తే... అనేక మంది యువత పనులు లేక ఖాళీగా ఉన్నారన్నారని తెలిపారు. వీరికి పనిలో నైపుణ్యం ఉన్నా...వెలికితిసి పనులు కల్పంచే వారు లేరు. అందుకే ఐక్యతా పౌండేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరంలో 10 వేల మందికి వివిధ కంపెనీలో ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు కదులుతున్నాను. ఈ మహాయజ్ఞంలో ఎటువంటి ఆటంకాలు వచ్చినా వెనుదిరిగేది లేదన్నారు. ఇంటర్, డిగ్రీ,పీజీ చేసిన వారు సైతం వారికి చేయూత లేక అవగహన కొరవడి నిర్వీర్యంగా ఉన్నారు.ఈ నిరుద్యోగ మహాయజ్ఞానికి గతేడాది ప్రయోగాత్మకంగా శ్రీకారం చుట్టాము. ఇప్పటికీ నాలుగు ఐదు వందల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ఐక్యత పౌండేషన్ ద్వారా ఉపాది పొందుతున్న వారు నాకు కలిసినప్పుడు వారి కళ్లలో ఆనందాన్ని చూసి గర్వ పడుతున్నాను. నేను బతకడం కాదు ఎంత మందికి ఉపాధి కల్పించామన్నదే ముఖ్యంగా అదే కోణంలో పనిచేస్తున్నానని తెలిపారు. మన పెద్దలు నేత్రాయణం నయనం ప్రదానం అన్నారు.కళ్లు లేని అంధకారం నుంచి వెలుగులు నింపడానికి శంకర నేత్రాలయ, ఐక్యతాపౌండేషన్ సౌజన్యంతో శుక్ల పరిక్షలు నిర్వహించబోతున్నాం.ముఖ్యంగా వెల్దండ ఐక్యతా పౌండేషన్ కార్యాలయంలో 3వందల మందికి ఒకసారి డాక్టర్లు వచ్చి ఈ శస్త్ర చికిత్సలు చేస్తారని చెప్పారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒకరు ఉపయోగించుకోవాలని సూచించారు.



ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ..

ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పొతెపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న దేవాలయాన్ని ఆయన సందర్శించారు. పోచమ్మ తండాలోనూ పర్యటించారు. గ్రామ సర్పంచు, గ్రామస్తుల కోరిక మేరకు హనుమ దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అలయ అభివృద్ధి కోసం తన వంతు ఆర్థిక సహకారంతో పాటు మినరల్ వాటర్ ట్యాంకు నిర్మాణం చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అక్కడ తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్బంగా తండా వాసులు, గ్రామాల ప్రజలు సుంకిరెడ్డి సేవలను కొని యాడారు. కార్యక్రమంలో పోతెపల్లి మాజీ సర్పంచు వావిళ్ల వెంకటమ్మ, మాజీ ఎంపీటీసీ కాడురాం, నాయక్‌తండా మాజీ సర్పంచు మంగ్లీ తాక్యానాయక్, లక్ష్మణ్, అజిత్, తానేష్, లాలు, విజయ్‌లు పాల్గొన్నారు.



మంత్రికి ఘన సన్మానం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

నూతనంగా ప్రమాణం స్వీకారం చేసిన వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా మంత్రి టీజీ భరత్‌ను వనపర్తికి చెందిన శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పరిశ్రమల ద్వారా కొన్ని వేల కుటుంబాలకు పని కల్పించినటువంటి పిలిస్తే పలికే నాయకుడని వ్యక్తి అని కర్నూలు పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దుతారని, యువతకు ఉపాధి కల్పిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం శెట్టి బాదం వెంకటేశ్వర్లు బీచ్ పుల్లయ్య హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై మొదటి ప్రాధాన్యత



నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలో విద్య , వైద్యం ప్రజా సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని నూతన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. నూతన కలెక్టర్గా నియమితులైన ఆదర్శ సురభికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ పూలే ఒక కేజీ సాదరంగా శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానించారు. జిల్లాలో ప్రజల సమస్యలపై పరిష్కారంతోపాటు విద్య వైద్యంపై ప్రధాన ఉంటుందని కలెక్టర్ అన్నారు. 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఆదివారం వనపర్తి జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్గా బాధ్యతలను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది కలెక్టర్కు మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. డీపీఆర్ఓ సీతారాం,మార్కెటింగ్ అధికారి స్వరం సింగ్, డీఈఓ గోవిందరాజులు, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి , సీపీఓ చంద్రశేఖర్ , రాజు, సీ.సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి , మధు స్వాగతం పలికారు.

ప్రతి ఎకరాకు నీరందిస్తాం: జీఎంఆర్



నవతెలంగాణ - మదనాపురం

ప్రతి ఎకరాకు నీరందిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని రాజీవ్ భీమా ఎత్తిపోతల ఫేస్ వన్ నుంచి దిగువకు నీటిని విడుదల చేసి మాట్లాడారు. జూన్ నెలలోనే వర్షాలు కురవడం వల్ల నీరు సమృద్ధిగా పంట పొలాలకు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ నాయకులు అర్థం లేని మాటలు మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఎన్ని చేసినా రైతులు తిప్పి కొడతారని సూచించారు.రైతు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ఆరాటం చెందుతుందని గుర్తు చేశారు. అనంతరం సరళసాగర్ లిఫ్ట్ పంప్ హౌజులో మోటర్లకు పూజలు చేసి ప్రాజెక్టుకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యశీల రెడ్డి, ఏఈ ప్రశాంత్ గౌడ్,ఎంపిపి జన్ను పద్మావతి వెంకట్ నారాయణ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,నాయకులు ఖాజా మైనద్దీన్, మహేష్ కుమార్,రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గొల్ల శ్రీను, నెల్విడి విజయ్, కురుమన్న, కుర్వ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకార్థ వేడుకల్లో.. ఎమ్మెల్యే

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర మాతృమూర్తి జ్ఞాపకార్థ వేడుకకు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డితో పాటు నాయకులు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగాఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట ఆయా గ్రామాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా శంభు ప్రసాద్

- సలహాదారులుగా జన్ను వెంకట్ నారాయణ

నవతెలంగాణ - మదనాపురం



వనపర్తి జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గంలో మదనాపురం మండలం నుంచి ఇద్దరికీ చోటు దక్కింది. మదనాపురంలోని సాయి బాలాజీ డీకార్టిగటర్ మిల్లుకు చెందిన శంభు ప్రసాద్ వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంటుగా ఎంపిక కాగా అమృత ట్రేడర్స్ వెంకట్ నారాయణ సలహాదారులుగా నియమితులయ్యారు. ఆదివారం జరిగిన జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు,అసోసియేషన్ అధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డితో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్లానింగ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లాలోని నాయకులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

నూతన మొబైల్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలో శంభు నూతన మొబైల్ షాపును ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానితో చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాలపై ఆధారపడకుండా ఈ విధంగా షాపును ఏర్పాటు చేసుకోవడం చాలా బాగుందని ఇదే స్ఫూర్తితో యువత కూడా వివిధ రంగాలపై సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట కదిరి రాములు, శంకర్ , ప్రసాద్ , కోట్ల రవి ,నందిమల్ల యాదయ్య , డీ. కృష్ణ , రాజు,వేణు, చీర్ల జనార్ధన్ , పరుశురాం, దేవనయాదవ్,వెంకటేశ్వర్ రెడ్డి , వేనాచారి, కోళ్ల వెంకటేష్ , దాసరాజుల భాస్కర్,జానకిరాముడు,దివాకర్,బాబా,గడ్డంవినోద్,అక్షయ్, నరసింహ, చరణ్, రాము ,మహేష్ , కార్తీక్,రవి , నాగార్జున , సందీప్ , శివ , విజయ్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రాం 28వ వార్డులో రిటైర్డ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మరణ వార్తను తెలుసుకున్న ప్రాణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆయన పార్థీవ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఆయన వెంబడి కదిరి రాములు, కోట్లరవి,కమ్మర్ మియా, దివాకర్ , దేవన యాదవ్ , రోహిత్, ప్రవీణ్ రెడ్డి,దాసరాజుల భాస్కర్ , గడ్డం వినోద్ , అక్షయ్ , నరసింహ , ఆసిఫ్ , గట్టు రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని కల్వరాల గ్రామానికి చెందిన కాశీనాథ్ కొన్ని రోజుల కిందట గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యాన్ని ఇచ్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంబడి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, గ్రామఅధ్యక్షులుఎండీ సర్దార్ , నాయకులు రవీందర్ రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



- తగ్గిన సాగు..
- పెరిగిన కూరగాయల ధరలు
- పట్టించుకొని పాలకులు

కొండెక్కిన కూరగాయల ధరలు



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండలంలో 14 గ్రాముల నుంచి 30 వేల జనాభా కలిగి ఉంటుంది. మండలంలో బోరు , బావుల, భీమా, జూరాల, కే ఎల్ ఐ, కాలువ ద్వారా రైతులు పంటలు సాగు చేస్తారు. మండలంలో కూరగాయల సాగు తక్కువగా సాగు చేస్తున్నారు. ఎక్కువగా వరి, వేరుశనగ, మామిడి, తదితర పంటలు సాగుపై ఆసక్తి కనబ రుస్తున్నారు. దీంతో ఈ ప్రాంత గ్రామ ప్రజలు పెబ్బేరు, చిన్నంబావి, కొల్లాపూర్, పట్టణ ప్రాంతాలకు అక్కడక్కడ సాగు చేసిన రైతులు కూరగాయలను తీసుకువెళ్లి విక్రయించుకుంటారు. గత పది రోజుల కిందట పచ్చి మిరపకాయల ధర రూ. 100 రూపాయలు ఉంటే రూ.120 రూపాయలకు పలుకుతోంది. బీరకాయలు రూ.40 ఉంటే 60కి, కాకర రూ.50 ఉంటే రూ.70లు, బీట్ రూట్ రూ.60 ఉండగా రూ.80లు, చిక్కుడుకాయ రూ.60లు రూ.100లు, బెండకాయ 30 ఉంటే రూ.50లు, దొండకాయ రూ.40 ఉండగా రూ.60 లు, క్యాబేజీ రూ.40 ఉంటే రూ.60లు, వంకాయలు రూ.20 ఉండగా రూ. 30లు, టమాట రూ.30 ఉండగా రూ. 50లకు పెరిగాయి. దీంతో కూరగాయలు కొనులేని పరిస్థితి నెలకొన్నదని సామాన్య పేదలు ఆదోనిలో వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో ఎండల తీవ్రత కూరగాయల సాగు పడిపోయింది. గ్రామీణ ప్రాంతంలో కూరగాయల సాగు పడిపోవడంతో ఉన్న పట్టణాల నుంచి హ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకొని వాహనాలలో తీసుకు వచ్చి గ్రామాలలో విక్రయిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకొని వ్యాపారులు మారు బేరం వ్యాపారులకు అప్పగిస్తున్నారు. దీంతో మారు బేరం వ్యాపారులకు రాష్ట్ర ధరలు పెంచి కొనుగోలు దారు లకు విక్రయిస్తున్నారు. దీంతో ధరలు పెరిగిపోతున్నాయి. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన కూరగాయలు ఉత్పత్తి పెరిగే వరకు ధరలు తగ్గే అవకాశం ఉండదని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు.

ఇబ్బందుల ఎదుర్కొవాల్సి వస్తుంది..

రోజురోజుకు కూరగాయల ధరలు పెరిగిపోవడం వల్ల పేద ,సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.

– జయసుధ , మాజీ సర్పంచ్,
రంగాపురం గ్రామం

ప్రభుత్వం కూరగాయల సాగుకు ప్రోత్సాహించాలి



పెరుగుతున్న కూరగాయల ధరలను నియంత్రణ చేయాలి. రైతులకు కూరగాయల సాగుపై అవగాహన కల్పించి సబ్సిడీపై కూర గాయల ఉపయోగపడే, పరికరాలు యంత్రాలు ఉచితంగా పంపిణీ చేసి కూరగాయల సాగుకు ప్రోత్సాహం ఇవ్వాలి.

– వి కృష్ణయ్య
వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు

కూరగాయల ధరలు పెరిగిపోయాయి. గత కొన్ని రోజుల నుంచి ఎండల తీవ్రత దృష్ట్యా కూరగాయల సాగుకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో అక్కడక్కడ సాగుచేసిన ఎండవేడికి కూరగాయలు ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో ప్రధాన కూరగాయల ధరలు కిలోకు రూ.10ల నుంచి 40 రూపాయల వరకు పెరిగాయి. కూరగాయల ధరలు పెరిగిపోవడంతో పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఆందో ళనకు గురవుతున్నారు. రోజువారి కూలీ పనులకు వెళ్లే వారి పరిస్థితి మరి దయనీయంగా మారుతోంది. కూరగాయల ధర తగ్గేవరకు ఉన్న దాంట్లో తక్కువ ఉన్న కూరగాయలు కొని కాలం గడపాల్సి వస్తుందని సామాన్య ప్రజలు పేర్కొంటున్నారు.

ధరలు పెరిగిన కొనుగోలు చేయక తప్పడంలేదు..



ప్రతి ఇంట్లో కూరగాయలు తప్పనిసరిగా అవసరం అవడంతో ధర పెరిగిన కొనుగోలు చేయక తప్పడం లేదు. ఆకుకూరలు సైతం పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం కూరగాయల ధరలు అదుపు చేయాలి.

– కల్మూరి లక్ష్మి,గృహిణి,పుల్గర్‌చర్ల.

మొదటిరోజు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనిక బంకేటాల్లో సీఐటీయూ జిల్లా ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు మొదటి రోజు విజయవంతమయ్యాయి. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆవాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డీ అబ్బాస్ దోపిడీ పద్ధతులు అనే అంశంపై బోధించారు. పెట్టుబడిదారీ సమాజంలో పెట్టుబడిదారులు కార్మికులు ఎలా దోపిడీ చేస్తారో వివరించారు. ఎప్పుడు కార్మికుల శ్రమ వల్ల లాభం వస్తుందని.. 1860లో కార్ల్ మార్క్స్ పెట్టుబడి గ్రంథం ద్వారా సవివరంగా వివరించారు. దోపిడీ జరుగుతున్న తీరును కళ్లకు కట్టినట్లుగా వివరించారు. అనంతరం సరళీకరణ విధానాలు కార్మికులపై ప్రభావం అనే అంశంపై సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ బోధించారు. 1991 నుంచి ప్రారంభమైన సరళీకరణ విధానాలపై నేటి వరకు జరిగిన పరిణామాలను కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను వివరించారు. 1944లో బాంబే ప్లాన్ టాటా బిర్లా నుంచి పెట్టుబడిదారులు భారత పాలకవర్గంతో చర్చించి వారి సంపద పెరిగేందుకు ఒక ప్రణాళికను రూపొందించారని, దానినే మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని , 1990 వరకు ప్రభుత్వ రంగం ప్రైవేటు రంగం సేవారంగం కొనసాగాలని ,భారీ కీలక పరిశ్రమలను సేవరంగాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని , ప్రభుత్వ సహకారంతో రోడ్లు, రైళ్ల రవాణా సౌకర్యం విద్యుత్ ప్రభుత్వ ఆర్థిక సహకారంతో చిన్నచిన్న పరిశ్రమలు పెట్టి పెట్టుబడిదారులు క్రమంగా లాభాలు సంపాదించారని తెలిపారు. , నేడు అదే ప్రభుత్వ రంగాన్ని కొనేందుకు నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఆరు లక్షల కోట్ల రూపాయలకు కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలను వారి అనుకూలులకు క్రోని క్యాపిటలిజం కోట్లు సంపాదించేందుకు అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు . 1926 నుంచి అనేక హక్కులు పోరాడి సాధించుకున్న వాటిని ఎన్డీఏ ప్రభుత్వం దూకుడుగా 29 కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోర్స్ తెచ్చిందని, నేడు కార్మిక సంఘం పెట్టుకోవడం కష్టంగా మారిందని , సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు వేతనాలు పెంచుకునే హక్కు భేరాసారాలు ఆడే హక్కు లేకుండా చేసిందని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు కార్మిక వర్గం కట్టుబడి కృషి చేయాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉండాలని కార్మికులకు వ్యతిరేకంగా తెస్తున్న లేబర్ కోడలను తెచ్చిన లేబర్ కోడులను వ్యతిరేకించాలని అన్నారు. కార్మికుల కు అను కూలంగా రూల్స్ రూపొందించాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు వ్యతిరేకంగా కార్మికులకు అనుకూలమైన విధానాలను చేయాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కార్మికులకు కనీస వేతనాలు సవరించాలని , లేదంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా శిక్షణ తరగతులలో జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , జిల్లా కోశాధికారి శారద , జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ , గంధం మదన్, బుచ్చమ్మ , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు , అంగన్వాడీలు , ఆశా, హమాలీ భవన నిర్మాణ కార్మికులు, గ్రామపంచాయతీ , మున్సిపల్ , బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ నూతన ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాల మొత్తం 195 రైల్స్ మిల్స్ ఉన్నాయని , అందులో 22 మాత్రమే బాగా పని చేస్తున్నయని , ఈసారి అన్ని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టుల ద్వారా నీరు వరి రైతులకు అందుతే ఈసారి పంటలు బాగా పండితే రైస్ మిల్లులకు లాభం చేకూరుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించినట్లు అవుతుందని , ఈ పద్ధతి ఖరీఫ్ సీజన్ నుంచి అమలు అవుతుందని , కొన్ని రోజుల క్రితం హైదరాబాదులో ప్రపంచ వరి సదస్సులు నేను పాల్గొనడం జరిగిందని, విదేశీ ప్రతినిధులతో మాట్లాడినప్పుడు సన్ అవర్లకు సేంద్రియ విధానాలు పండించిన సన్నవడ్లకు బాగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రభుత్వం ద్వారా రైస్ మిల్లర్లకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి రాములు, నందిమల్ల యాదయ్య, బీ కృష్ణ , రాగి వేణు , దివాకర్ , దేవన్న యాదవ్ , రోహిత్, ప్రవీణ్ రెడ్డి , దాసరాజుల భాస్కర్, వెంకటేశ్వర రెడ్డి , రమేష్ రెడ్డి, గడ్డం వినోద్ , అక్షయ్, నరసింహ, దిలీప్ , ఆసిఫ్ పాల్గొన్నారు.

దళితుడి పై దాడి చేసిన సుధాకర్‌ని అరెస్టు చేయాలి

- కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి,
- సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రతినిధులు



నవ తెలంగాణ- చిన్నంబావి

దళితుడి పై దాడి చేసిన సుధాకర్‌ని వెంటనే అరెస్టు చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పెద్ద దగడ గ్రామంలో శనివారం జరిగిన దాడి విషయం తెలుసుకునేందుకు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రతినిధులు గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద దగడ గ్రామానికి చెందిన పెరుమాళ్ల వెంకటస్వామి(మాల) తేదీ:15-06-2024 శనివారం ఉదయం పొలం దగ్గరికి నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన సుధాకర్ (ఎర్రగొల్ల) అనే వ్యక్తి టీవీఎస్ఐ అదే దారిలో వెళ్లి కులం పేరుతో దూషించడంతో పాటు అరె మాల లంజా కొడకా అని గొడ్డలితో దాడి చేశాడని, దీంతో స్పృహ తప్పి కింద పడిపోయిన వెంకటస్వామిని అటుగా వెళుతున్న జింకల కృష్ణయ్య, మంగలి శరత్ చూసి ఎందుకు కొడుతున్నావు అని అడ్డుకున్నారని తెలిపారు. వారిని కూడా పరుష పదజాలంతో దూషించి భయభ్రాంతులకు గురిచేశాడని పేర్కొన్నారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లి ఈ విషయాన్ని ఆయన కుటుంబీకులకు సమాచారం తెలియజేయడంతో వెంకటస్వామి బతికాడని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే గొడ్డలితో వెంకటస్వామిపై దాడి చేసిన నిందితునిపై (307) అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల అసమానతల నిర్మూల పోరాట సమితి, వనపర్తి జిల్లా కన్వీనర్ ఈరపాగా గోవిందు, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సైదమ్మ, బాధితుడు పేరుమాళ వెంకటస్వామి, పెరుమాళ కమలమ్మ కురుమూర్తి, వెంకటస్వామి, భరత్ కుమార్ , శివశంకర్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలకు నోటీసులు



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటీలు అక్రమ కట్టడాలపై శనివారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది అక్రమంగా నిర్మించిన వాటికి నోటీసులు ఇవ్వడం, నోటీసులు అంటించారు. ఈ విషయంపై గత వారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు పెద్ద మొత్తంలో ధర్నా చేసి వివిధ వెంచర్లలో 10 శాతం ప్రభుత్వ స్థలాలలో ప్లాట్లు ఏర్పాటు చేసి నిర్మించడంపై ఫిర్యాదు చేయడంతో ఉన్నత అధికారుల సూచన మేరకు.. ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీ లోని అక్రమ కట్టడాలకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది అక్రమ కట్టడం నిర్మించిన వాటికి నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పావని, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు ఎప్పుడో..?

- డి -6 కేనాల్ మరమ్మతులు ఎప్పుడో...?
- రైతుల ఎదురుచూపులు
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండలం పరిధిలోని దాదాపు తొమ్మిది గ్రామాలు జూరాల, గుంటి పల్లి, మోట్లంపల్లి ,మేడపల్లి ,తిప్పడంపల్లి, ఆరేపల్లి, కతేపల్లి, కొంపల్లి, వీరరాఘవపురం, అరే చింతల, వరకు దాదాపు 12 కిలోమీటర్లు ప్రయాణం చేసే డి 6 కెనాల్, 12 ఎకరాలకు నీరు అందించే ఇట్టి కెనాల్ గత కొన్ని సంవత్సరాలు నుంచి మరమతులకు నోచుకోవడం లేదు. అందుకు ప్రధాన కారణం నిధులు ప్రతిపాదనలకే పరిమితమైనవి కానీ మంజూరు కావడం లేదు. మరమ్మతులకు నోచుకోకవడం లేదు. ప్రస్తుతం వరుస ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ రావడంతో నిధులు మంజూరు కాలేదని, నిధులు మంజూరు అయితే టెండర్లను పిలిచి మరమ్మతులు చేపడతామని సంబదిత అధికారులు తెలియజేస్తున్నారు. ప్రధానంగా గుంటి పల్లి దగ్గర కతేపల్లి, తూంపల్లి గ్రామాలలో కెనాల్‌కు చాలా పెద్దగా రంధ్రాలు పడటం, దెబ్బతినడం జరిగింది. అదేవిధంగా మోట్లపల్లి గ్రామంలో , కెనాల్ అనుబంధంగా పిల్ల కాలువలు దెబ్బతిన్నాయి, అదే విధంగా తూంపల్లిలో కాల్వకు పెద్ద రంధ్రాలు పడడం జరిగి నీరు వృధాగా వెళుతున్నాయి. కత్తెపల్లి గ్రామంలో డి6 కెనాల్ అనుబంధం గా ఉన్న కాలువ 20ఆర్, మైనర్ డామేజ్ అయినది, మైసమ్మ కుంట వరకు వెళ్లే కాలువ, కత్తేపల్లి గ్రామ శివారులో కాలువ కొట్టుకపోయినది, దానిని నిర్మించాలని ఆ గ్రామ రైతులు తెలియజేస్తున్నారు. కాలువలు అక్కడక్కడ రైతులు తమ స్వార్థం కోసం నీటిని ఎక్కువగా వాడుకోవడం కోసం కాలువకు అడ్డంగా రాళ్ళ వేసుకోవడంతో రేచింతల గ్రామానికి మీరు చేరడం లేదని రైతుల గ్రామ రైతులు తెలియజేస్తున్నారు. కాలువలో మట్టి పేరుకుపోయినది, ఇట్టి నిర్మాణ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించవలసి ఉన్న ఇంకా పూర్తి కాలేదు .దీనితో రైతులు మృగశిర కార్తి వచ్చినది, నారు మడి పోసుకోవడానికి నీరు కూడా అవసరం ఉంది ,కానీ నీళ్ళు రాలేదు, కాలువ కూడా ఈ పరిస్థితి ఈ విధంగా ఉంటే ఈ సంవత్సరం ఖరీఫ్ పంట పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. కావున సంబదిత అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు నిర్వహించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

"మరమ్మతులు చేపట్టాలి"



కత్తెపల్లి గ్రామంలో డీ-6 కెనాల్ అనుబంధ కాలువ నీటితో చాలామంది రైతులు పంటలు పండించుకుంటారు కావున అట్టి కాలువకు మరమ్మతులు చేయా లని కోరుతున్నాను."

బీ. మాసన్న, కత్తెపల్లి.

22వేల ఎకరాలలో పంట సాగు

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండలంలో వివిధ పంటలకు 22వేల ఎకరాల సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఆత్మకూరు వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి ,కందులు పండించుకునేందుకు రైతులకు 4000 ఎకరాలు అనుకూలంగా ఉన్నదని ,అదే విధంగా వరి పంటకు పండించుకోవడానికి 18,000 ఎకరాలు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రైతులకు వరి విత్తనాలు అగ్రో రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని , మిగతా విత్తనాలు ప్రైవేటు డీలర్ల వద్ద విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే రైతులకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల అవగాహన కార్యక్రమంలో ఇదివరకు నిర్వహించామని, పంట కాలంలో రైతులకు పంటలకు అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టు పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | జూన్ 17, 2024 | www.navatelangana.com



కలెక్టర్‌గా బదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బదావత్ సంతోష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీలలో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్‌ను కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వెల్దండ తహసీల్దార్ రవికుమార్, కలెక్టర్ సీసీలు, వ్యక్తిగత సిబ్బంది ఖాజా మైనుద్దీన్, గౌతమ్‌లు పూల బొకేతో స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన కలెక్టర్ బదావత్ సంతోష్, క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను ఉదయ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్వప్న ఎంపిక

నవతెలంగాణ-కందనూలు



ఈ నెల 15 నుండి 17 వరకు చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లోని బహ్తర ల్ అథ్లెటిక్స్ స్టేడియంలో నిర్వహించనున్న 19వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024లో పాల్గొనేందుకు తెలంగాణ స్టేట్ నుంచి ఎంపికైన 18 మంది క్రీడాకారులను ఎంపిక చేశామని, అందులో కందనూలు జిల్లా నుంచి తిమ్మాజీపేట మండలం కొడావత్ తండాకు చెందిన ఆటో డ్రైవర్ మన్య కూతురు కొడావత్ స్వప్న(1000 మీటర్ల) ఎంపికైందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6, 7 తేదీల్లో హన్మకొండ జిల్లా జేఎన్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 1000 మీటర్ల పరుగు పందెంలో 3 నిమిషాల 8 సెకండ్లు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికవడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, ప్రత్యేక కోచ్ సుబ్బారావు, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

గడ్డం నరసింహకు నివాళులు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని చౌటబెట్ల గ్రామానికి చెందిన గడ్డం నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విష యాన్ని తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు వంగ రాజశేఖర్ గౌడ్ గడ్డం నరసింహా భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి భరోసా కల్పించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్యపడవద్దన్ని ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

గ్రామాభివృద్దే.. దేశాభివృద్ధి..

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకీరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ హనుమాన్ దేవాలయాన్ని, పోచమ్మ తండాలోని హనుమాన్ దేవాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోతేపల్లిలో మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. దేవాలయ నిర్మాణం పూర్తి దశలో ఉందని దేవాలయ నిర్మాణానికి కావలసిన వనరులు సమకూర్చాలని సుంకిరెడ్డిని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా స్పందించిన రాఘవేందర్ రెడ్డి దేవాలయ నిర్మాణానికి కావాల్సిన వనరుల సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోచమ్మ గడ్డ తండా ఆంజనేయ స్వామి దేవాలయంలో గిరిజనుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన రాఘవేందర్ రెడ్డిని పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతేపల్లి గ్రామస్తులు తనీష్ యాదవ్, వెంకటయ్య, యాదగిరి, శేఖర్, వెంకటేష్, అల్లాజి, సుదీర్, ఫౌండేషన్ నాయకులు రమేష్ నాయక్, మల్లయ్య, శివ, రఘు నాయక్, అల్లాజి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి కిష్టప్ప మృతి చెందాడు. మృతుని కుటుంబానికి గ్రామ బీఆర్ఎస్ యువ నాయకుడు గండికోట రాజు ఆదివారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచందర్, గడుసు శివ, సిరిగిరీ శోభన్ బాబు, సిరిగిరి రామచంద్రయ్య, సిరిగిరి గోవింద్ పాల్గొన్నారు.

మంత్రి జూపల్లికి ఘన సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు, పెద్దకొత్తపల్లి మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మహబూబ్‌నగర్ పురపాలక చైర్మన్ ఆనంద్ గౌడ్, కొల్లాపూర్ తాలూకా గౌడ సంఘం పెద్దలు గోవింద్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరాటే, కర్రసాముతో శారీరక దృఢత్వం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ : కరాటే, కర్రసాము లాంటి క్రీడలతో శారీరక దృఢత్వం లభిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ కుమార్ ఆధ్వర్యంలో గత 45 రోజులుగా ఉచితంగా నిర్వహిస్తున్న యుద్ధ విద్యా శిక్షణ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 45 రోజులపాటు గ్రామ విద్యార్థులకు గ్రామ యువకుడిగా మాస్టర్ కుమార్ ఉచిత కరాటే విద్యను నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు పొనుగోటి రవీందర్ రావు, జర్నలిస్టు నాగరాజుగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శివరాణి, సతీష్, ఆంజనేయులు, వెంకటయ్య, సహదేవ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

ఒక పార్ట్ టైం వర్కర్‌గా 43 ఏండ్లు..!

- ఆర్థిక ఇబ్బందుల వల్లే కొడుకు పెళ్లి అయితలేదు
- మా సీనియార్టీ గుర్తించి రెగ్యూలర్ పోస్ట్ ఇవ్వండి
- కుటుంబ భారంతో కుమిలిపోతున్న తాజోద్దీన్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ గ్రంథాలయ శాఖలో చాలీచాలని గౌరవ వేతనంతో పార్ట్ టైం వర్కర్ గా విధులు నిర్వర్తిస్తూ, 43 ఏళ్లుగా కుటుంబ భారాన్ని పంటి బిగువున నెట్టుకొస్తున్న మహమ్మద్ తాజోద్దీన్ దీనమైన జీవన గాథను నవతెలంగాణ పత్రిక ద్వారా వెలుగులోకి.. వివరాలలోకి వెళితే.. మహమ్మద్ తాజోద్దీన్(57) నాగరక ర్నూల్ స్థానిక నివాసి. తనకు భార్య, 5 మంది కుమారులు ఒకే ఇంట్లో ఉంటున్న ట్లు చెప్పారు. పెద్ద కుమారునికి (27), రెండో వానికి(24), మూడో వానికి(21) నాలుగో వానికి (18) చివరి వానికి (15) వయసు వారు ఉన్నారు. 1981లో వీవనగండ్ల కృష్ణారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలోని సుమారు 60కి పైగా గ్రంథాలయాలకు నెలకు రూ.75 గౌరవ వేతనం ప్రాతిపదికన పార్ట్ టైం వర్కర్లను నియమిస్తూ చైర్మన్ ద్వారా ఆర్డర్లు ఇచ్చారు. 60మంది పార్ట్ టైం వర్కర్‌లలో తాజోద్దీన్ ఒకరు, వయస్సు 15 ఏండ్లు మాత్రమే. గ్రంథాలయం శుభ్రం చేయడం, పాఠకులకు వార్త పేపర్లు, మ్యాగ్జిన్లు, పుస్తకాలు అందుబాటులో ఉంచడం తన పని. దశాబ్దం కాలం తర్వాత 1995లో నాటి ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో పదవ తరగతి అర్హత కలిగిన సీనియార్టీ లిస్టు ఆధారంగా చాలామందికి రెగ్యులర్ పోస్ట్ ఆర్డర్స్ ఇచ్చారు. పది అర్హత లేని కారణంగా ఇతనిలాంటి వారు 12 మంది వరకు మిగిలిపోయారు. ఇద్దరు ముగ్గురు చనిపోయారు.



కొన్ని సంవత్సరాల తర్వాత మిగిలిన వారిలో కొందరు పలుకుబడితో, ఆర్థిక బలంతో రెగ్యులర్ పోస్టులు పొందగలిగారు. చివరికి ఆరు మంది మాత్రమే తన లాంటి వారు తాత్కాలిక గౌరవేతనంతో గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 10 విద్యార్హత లేకపోవడంతో జరిగిన నష్టాన్ని తెలుసుకొని 2005వ సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. గత 20 సంవత్సరాలు నుండి రెగ్యులర్ పోస్టులు చేపట్టకపోవడంతో, తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వాపోయారు. ఎంతోమంది గ్రంథాలయ చైర్మన్ లు వచ్చిపోతున్నారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు, కష్టాలు, బాధలు చెప్పుకుంటున్నాము. కానీ ఎవరు తమ గోడును సీరియస్ గా పట్టించుకోవడం గానీ, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం గాని చేయట్లేదని బాధపడ్డారు. అందరి బాధలు ఒకలా ఉంటే, తాజుద్దీన్ కుటుంబ పరిస్థితులు మరోలా ఉన్నాయి. తన ఐదుగురు కుమారులతో పెద్ద కుటుంబం కలిగిన తాజోద్దీన్, ఆర్థిక పరిస్థితులు బాగా లేక పెద్ద కుమారుడుని తప్ప, మిగతా పిల్లలను ఉన్నత విద్యలు చదివించలేకపోయానని, మనసులోని బాధను వ్యక్త పరిచారు. కుమారులలో పెద్దవాడు ఎలక్ట్రీషన్‌గా, రెండో వారు బట్టల షాప్‌లో, మూడోవాడు హార్డ్వేర్ షాప్‌లో, నాలుగో వాడు ఫుట్వేర్ షాపులో పని చేస్తున్నారని చిన్నబ్బాయి ఇంట్లోనే ఉంటున్నట్లు తెలిపారు. పెద్ద కుమారునికి పెళ్లి చేయాలని సంబంధాలు చూస్తున్నాం. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని ఎవరూ పిల్లనివ్వడానికి ముందుకు రావడం లేదని బాధపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వము గాని, నాయకులు కానీ మా కుటుంబాల స్థితిగతులను గుర్తించి మమ్ములను ఇప్పటికైనా రెగ్యులర్ పోస్టులలో నియమించి ఆదుకోవాలని పత్రికాముఖంగా వేడుకుంటున్నట్లు చెప్పారు.



సౌకర్యంగా ఉండే చోట 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తాం

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సౌకర్యంగా ఉండే చోటు ఎంపిక చేసి అక్కడ 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ ఆ స్థలం ఆస్పత్రి నిర్మాణానికి సరిపోదనే అభిప్రాయం వ్యక్తం అవుతుందన్నారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో అనేక నియోజకవర్గాలలో ఇప్పటికే 100 పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తయినప్పటికీ కల్వకుర్తిలో మాత్రం గతంలో ఉన్న ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, చేతగానితనం కారణంగా ఆస్పత్రి నిర్మాణానికి నోచుకోలేదని ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఇప్పటికే ఆస్పత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆస్పత్రి సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రి నిర్మాణం త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన వివరించారు. రాజకీయాల కచ్చితంగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్య పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి కసరత్తు చేపట్టిందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా గృహజ్యోతి పథకం అమలయ్యిందని, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తదితర పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆగస్టు 15లోపు రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయడానికి సీఎం కసరత్తు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని చెప్పారు.

బక్రీద్ నమాజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు

- నేడు ఈద్-ఉల్-అజహ



నవతెలంగాణ-కందనూలు

బక్రీద్ ప్రత్యేక నమాజ్ ఈద్-ఉల్-అజహ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈద్గాకు రంగులతో పాటు పెండాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా వర్షం వస్తే ఇబ్బందులు కలగకుండా చిప్స్‌తో కూడిన డస్టును నేలపై పరుస్తున్నారు. ఉదయం 9గంటలకు నాగర్‌కర్నూల్ ఈద్గాలో ఈద్-ఉల్-అజహ ప్రత్యేక నమాజ్ ఉంటుంది. అదేవిధంగా ఒకవేళ వర్షం వచ్చి నమాజ్‌కు ఈద్గాలు అణువుగా లేకపోతే ఆయా గ్రామాలు పట్టణాలలోని మస్జిద్‌లలో నమాజ్ చదవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి ఈద్గా వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు.

దేవాదాయ శాఖ ఉద్యోగుల్లో బదిలీల గుబులు...?

- 20 ఏళ్లుగా ఒకేచోట పాతుకుపోయిన సిబ్బంది
- త్వరలో బదిలీలు

నవతెలంగాణ-అచ్చంపేట

దేవాదాయ శాఖ ఉద్యోగులలో బదిలీల గుబులు మొదలైంది. 20, 25 ఏళ్లుగా ఒకేచోట పాతుకపోయినా దేవాదాయ శాఖ సిబ్బంది త్వరలో బదిలీలు కానున్నారు. సుదీర్ఘంగా ఒకేచోట పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్య కార్యదర్శి నిర్ణయించారు. జిల్లాల వారీగా ఏళ్ల తరబడి ఒకేచోట విధులు నిర్వహిస్తున్న వారి వివరాలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా సేకరిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలలో ఏళ్ల తరబడి ఒకేచోట విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని గుర్తిస్తున్నారు. ప్రధానంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మద్దిమడుగు ఉమామహేశ్వరం, నాయినిపల్లి మైసమ్మ సింగోటం, దేవాలయాలలో ఏళ్ల తరబడి ఒకేచోట సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బదిలీలు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. భక్తుల ఆదరణ ఉన్న దేవాలయాలలో భక్తులకు మరిన్ని సేవలు సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో సుదీర్ఘంగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్న వారిని ఇతర దేవాలయాలకు బదిలీ చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. చాలామంది ఉద్యోగులు ఒకేచోట ఏళ్ల తరబడి విధులు నిర్వహించడంతో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు దేవాదాయ శాఖ రాష్ట్ర అధికారులు గుర్తించారు. శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన శ్రీ ఉమామహేశ్వరం దేవస్థానం ఈవోగా శ్రీనివాసరావు గత 14 ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. మరో ఉద్యోగి లక్ష్మయ్య, అటెండర్‌గా రికార్డు అసిస్టెంట్‌గా 30 ఏళ్లుగా ఉమామహేశ్వరం దేవాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ ఇతను కూడా గత 12 ఏళ్లుగా ఉమామహేశ్వరంలోనే ఉద్యోగం చేస్తున్నాడు. సతీషు ఏడేళ్లుగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్నాడు. మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నాగరాజు జూనియర్ అసిస్టెంట్‌గా గత 14 ఏళ్లుగా ఇక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. మద్దిమడుగు అంజనేయ స్వామి దేవాలయంలో జైపాల్ రెడ్డి, జంగయ్య ఇద్దరు 25 ఏళ్లుగా సుదీర్ఘకాలం ఒకేచోట ఉద్యోగం చేస్తున్నారు. విశ్వేశ్వర్ రెడ్డి, అజయ్, నాగరాజు వీలు కూడా ఒకేచోట ఏళ్ల తరబడి మద్దిమడుగులనే ఉద్యమం చేస్తున్నారు. అధికంగా ఆదాయం వచ్చే దేవాలయాలలో జీతం గుడి నుండి ఇచ్చేవారు. దీంతో అధిక ఆదాయం వచ్చే దేవాలయాలలో సుదీర్ఘంగా ఉద్యోగం చేస్తున్న వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాదాయ శాఖ ఉద్యోగులకు స్కేల్ జీతం అమలు చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖలో ఒకేచోట నాలుగేళ్ల పైగా ఉద్యోగం చేస్తున్న వారిని తక్షణమే బదిలీలు చేయాలని నిర్ణయం తీసుకోవడంతో ఉమ్మడి జిల్లాలోని పలు దేవాలయాలలో ఏళ్ల తరబడి ఒకేచోట ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులలో గుబులు పుడుతుందనీ చెప్పవచ్చు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

- ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు.
- జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి.

నవతెలంగాణ - ఊరుకొండ

ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. ఆదివారం అనిల్ రెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ.. ముస్లిం సోదరులందరికీ బక్రీద్ సందర్భంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ప్రవక్తను జ్ఞాపకం చేసుకుంటూ బలి సమర్పించి తమ వంతు సహాయ సహకారాలు కుల మత బేద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి అందించి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీ. ముస్లింలందరూ బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మైసమ్మ దేవతను దర్శించుకున్న భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కోరిన కోరికలు తీర్చే మైసమ్మ తల్లిగా పేరుగాంచిన మైసమ్మ దేవతను భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మైసమ్మ దేవత దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు మైసమ్మ దేవత ఆలయ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు తెలిపారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు ఈ ఆదివారం హుండీ ఆదాయం రూ.1లక్ష 35వేలు వచ్చినట్లు, అదేవిధంగా దాదాపు 60వేల మంది భక్తులు మైసమ్మను దర్శించుకుని హక్కులు చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు.

ఆరేండ్ల చిన్నారిని హత్య చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

- ఐద్వా, సీఐటీయూ, ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

ఆరేళ్ల చిన్నారిని హత్య చేసి చంపినటువంటి మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో నిరసనలు తెలిపారు. ఐద్వా మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సమీపంలోని కాట్నపల్లి రైసు మిల్లు దగ్గర ఆరు సంవత్సరాల చిన్నారి సహస్రను హత్య చేసినటువంటి దుండగుని పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మానవ మృగాలు 6 ఏళ్ల చిన్నారి నుండి 60 ఏళ్ల పండు ముసలవ్వలను కూడా వదలడం లేదన్నారు. ఎన్నో రకాల కఠినమైనటువంటి చట్టాలు ఉన్న ఇటువంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమని వారన్నారు. బాధిత సహస్ర కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం మండల ఉపాధ్యక్షురాలు గుండమ్మ, సాలమ్మ, సరోజ, చిట్టెమ్మ, అమ్ములమ్మ, సీఐటీయూ నాయకులు చిట్టెమ్మ, అమ్ములమ్మ గోవిందు, కేవీపీఎస్ నాయకులు రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : పెద్దపల్లి జిల్లాల్లో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ ఉపాధి కోసం రైస్ మిల్లులో పనిచేస్తూ జీవనం గడుపుతున్న వ్యక్తి అభం శుభం తెలియని ఆరు సంవత్సరాల పసిపాపను తల్లి పక్కనే పడుకున్న పసిపాపను తీసుకెళ్లి అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుడిని వెంటనే ఉరి తీయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు బలముల ప్రేమ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా 14ఏండ్ల లోపు ఆడపిల్లలపై అత్యాచారం, హత్యలు చేస్తే బహిరంగంగా ఉరి తీయడానికి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

రెవెన్యూ అధికారులకు వే బిల్లుపై ఉన్న సోయి ప్రజా సమస్యలపై లేదు

వంగూరు : మండలం పరిధిలోని జాజాల, పోతారెడ్డిపల్లి గ్రామాల శివారులో ఉన్న దుందుభి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను రైతులు ఆదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు వే బిల్లుపై ఉన్న సోయి ప్రజా సమస్యలపై కానీ రైతులపై కానీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హనుమతుల పేరిట ఇసుక అక్రమంగా తరలించడంతో భూగర్భ జలాలు ఎండిపోయి రైతుల పొలాలలో బోరు బావులు కూడా ఎండిపోతున్న సంగతి ఎవరికి చెప్పుకోవాలని వారిగోడు వెళ్ళబుచ్చారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక తరలించడమంటే ఇదంతా ఎమ్మెల్యే కనుసంధానంలోనే నడుస్తుందన్నారు. గ్రామాలలో ఉండే పెద్ద మనుషుల నుండి జిల్లా స్థాయి యంత్రాంగం, రెవెన్యూ, పోలీస్ అధికారులకు ట్రాక్టర్‌కు ఒక రేటు టిప్పర్‌కు ఒక రేటు చొప్పున ముడుపులు ముట్టడంతోనే ఈ ఉదాంతం నడుస్తుందని తెలిపారు. వాగు నుంచి భారీ వాహనాలతో టన్నుల కొద్దీ ఇసుక తరలిస్తున్నారని, దీంతో వాగు ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికే వాగులో ఇసుక ఖాళీ అయిపోయిందని తెలిపారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా ఆపకపోతే రైతుల ఆధ్వర్యంలో ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, వెంకట్, కొండల్ రెడ్డి, స్వామి గౌడ్, హుస్సేన్, రాములు, ఆంజనేయులు, వెంకటయ్య, జంగయ్య, అశోక్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశం



నవతెలంగాణ - నారాయణపేట

భారత విద్యార్థి ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు ఎస్.వీ.కే. హాలులో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరి సమావేశంలో నారాయణపేట జిల్లాప్రధాన కార్యదర్శి నర హరి, జిల్లా కన్వీనర్ పవన్ కుమార్ నారాయణపేట జిల్లా రిపోర్టు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలో ఉద్యమరంగ సమస్యలపై ఇతరత్రా అనేక సమస్యలపై పోరాటం చేస్తూ విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా దేశంలో గాని రాష్ట్రంలో గాని విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయి ంచకుండా నామమాత్రంగా నిధులు కట్టేస్తున్నారు. శాస్త్రీయ పరంగా విద్యని బోధించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా శిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌గా శిక్తా పట్నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శిక్తా పట్నాయక్ నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా బదిలీ పై ఆదివారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబరో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నూ తన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌ను జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏఓ నర్సింగరావు, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ శిక్తా పట్నాయక్ కలెక్టరేట్ కార్యాలయం లోని వివిధ విభాగాల కార్యాలయాలను పరిశీలించారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై బందోబస్తు ఏర్పాట్ల గురించి పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఉన్న ఈద్గాల దగ్గర ప్రార్థనల సమయంలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పండగ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ ఏర్పాటు చేసి, అవసరం ఉన్న చోట పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మతసామరస్యాన్ని కాపాడుకుంటూ సామరస్యంగా, శాంతియుతంగా మతాలను గౌరవించుకుంటూ తమ పండగలను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలిపారు. సోషల్ మీడియాలో పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా వివాదాస్పదంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జిల్లా ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని కోరారు.

బాంబుస్క్వాడ్ పోలీసుల తనిఖీ





నవ తెలంగాణ - నారాయణపేట

బక్రీద్ పండుగ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, ఉట్కూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఈద్గాలను, ప్రార్థన మందిరాలను, ప్రధాన చౌరస్తాలను ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఆదివారం బాంబు స్క్వాడ్ పోలీసులు, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు.

ఊట్కూర్

బక్రీద్ పండుగ సందర్భంగా మండల కేంద్రం లోని ఈద్గాలను, ప్రార్థన మంది రాలను, ప్రధాన చౌరస్తాలను బాంబు స్క్వాడ్ పోలీసులు, డాగ్ స్క్వాడ్ తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఈ తనిఖీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వీధిలైట్ల ఏర్పాటు

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



మల్దకల్ : హైదరాబాదులోని స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మల్దకల్ మండలంలోని అడవి రావల్ చెరువు గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం వీధిలైట్లను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు రాత్రి సమయంలో చీకటిలో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గొంగళ్ల రంజిత్ కుమార్ దృష్టికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు తీసుకువెళ్లారు. దీంతో హైదరాబాదులోని స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వీధి లైట్ల ఏర్పాటును ప్రారంభించారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ స్ట్రీట్ కాజ్ ఎన్జీవో సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామాల అభివృద్ధికై మీ సహకారం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు , నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ప్రేమ్ రాజు, రంగస్వామి, భంగి పరుశురాం, మీసాల కిష్టన్న, లిస్ట్రీట్ కాజ్ సంస్థలి ప్రతినిధులు పవన్, శ్రీవర్ధన్‌రెడ్డి, జాహ్నవి సంఘన, సంజన, సౌమ్య గుప్తా, రిషిత,అమూల్య, వైష్ణవి, టీ. వేద, సంజన, సత్య, ప్రవళిక, సీ.సాహితీలతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు గుండన్న, బలిజరాజు, కృష్ణ తిమ్మప్ప, తిమ్మప్ప నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల..

పెండింగ్ వేతలను వెంటనే చెల్లించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.అరుణ్ కుమార్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో తెలంగాణ ప్రగతి శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ (అనుబంధం) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జీ.పీ కార్మికుల జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు అధ్యక్ష వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగ తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.అరుణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1000 మందికి పైగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది వేతన బకాయిల మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అతి తక్కువ వేతనానికి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు దాదాపు మూడు నెలల నుంచి ఏడు నెలలవరకు వేతనాలు అందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. శ్రమజీవులకు ప్రతి నెల జీతాలు ఇవ్వాలనే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద గ్రామ పంచాయతీలో రెండు నెలల నుంచి ఐదు నెలల వరకు చిన్న గ్రామపంచాయతీలో ఏడు నెలల వరకు జీతాలు రాని దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి జీతాలు రాకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయి, వాళ్లు ఏం తిని బతుకుతారనే సోయి ప్రభుత్వానికి ఉండాలి అని అన్నారు. నెలకు కేవలం రూ. 9,500 రు. మాత్రమే అందిస్తున్నారన్నారు. అవికూడా ప్రతినెల సమయానికి రాక పోవడం తో కార్మికులు, వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి లకు, ఎం పీ ఓ , ఎంపీడీవోల దృష్టికి తీసుకువెళ్తే.. గ్రామ పంచాయతీ అకౌంట్‌లో డబ్బులు లేవు అంటూ చెబుతున్నట్లు పేర్కొంటున్నారని వాపోయారు. ఇది సరైన పద్ధతి కాదని.. కార్మికుల నెలల తరబడి వేతనాలు లేకుండా ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కార్మికులకు ప్రతి నెల తప్పకుండా వేతనాలను సమయానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు బకాయిగా ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, ఇకమీదట ప్రతి నెల సమయానికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.నరసింహ, జీ.పీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము, నరేష్, నర్సింహులు, పరశురాం, బాలయ్య, రామచందర్, మైపాల్, బీంములు, బాల్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - ధరూర్

భవన నిర్మాణ రంగ కార్మికులకు అన్యాయం చేస్తున్న దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమా ండ్ చేశారు. ఆదివారం ధరూర్ మండల కేంద్రంలో జరిగిన సీఐటీయూ జనరల్ బాడీ సమావేశానికి ఆమర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల కోసం కార్మిక సంఘాలు చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం వివాహం అయితే ప్రసవాలకు సహజ మరణానికి పని ప్రదేశాలలో ప్రమాదానికి గురై మృతి చెందితే కార్మికులకు అండగా ఆర్థిక సహాయం నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. అయితే దీన్ని అవకాశంగా తీసుకొని కొంతమంది నిర్మాణరంగంలో పని చేయని వారికి కూడా లేబర్ కార్డులు అందజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో నిర్మాణరంగ కార్మికులు 30,000 మంది ఉంటే కానీ భవన నిర్మాణ కార్డులు రూ. 50 వేలకు పైగా ఏ విధంగా జారీ చేస్తారని ప్రశ్నించారు. వాస్తవంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కాకుండా కార్మిక సంఘాల ముసుగులో కొంత మంది దళా రులు మరికొంతమంది నిర్మాణ రంగంలో పని చేయని వారికి అనర్హులకు డబ్బులు తీసుకొని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలు అందజే స్తున్నారన్నారు. దీంతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నిర్మాణ రంగం పైనే ఆధారపడి జీవించే కార్మికులకు మధ్య దళారులతో తీవ్ర నష్టం జరుగు తుందని అన్నారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు, గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ అధికారులు సైతం ఎలాంటి విచారణ లేకుండా కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందజే స్తున్నారన్నారు. నిర్మాణ రంగంలో పనిచేయకున్న అనర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తూ అర్హులైన భవన నిర్మాణ కార్మి కులకు అన్యాయం చేస్తున్న దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను నిర్మాణ రంగ కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హమాలీలకు ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనిచ, 60 సంవత్సరాల పైబడిన ప్రతి హమాలీలకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామాంజనేయులు , నరసింహ , వీవోఏ తిరుమల్ , హమాలీ సంఘం నాయకులు మేకల నరసింహులు , గోవిందు, వీరేష్ , దేవదాస్ , నర్సిం హులు , నాయకులు ఉప్పేర్ అంజి తదితరులు పాల్గొన్నారు.



టీవీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం

గట్టు : హైదరాబాద్ పరిధిలోని బూర్గులలో జోగుళాంబ టీవీ , తెలుగు దిన పత్రిక రీజినల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గట్టు మండలం సర్పంచ్ సంఘాల మాజీ అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన మీడియా మన సమాజాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇది ప్రజలకు తెలియజేయడానికి, అవగాహన కల్పించడానికి, వినోదాన్ని అందించడానికి ఉపయోగపడే శక్తివంతమైన సాధనం అని అన్నారు. అంతకుముందు బాసు హనుమంతు నాయుడిని జోగుళాంబ టీవీ సీఈఓ, రిపోర్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ టీవీ సీఈఓ బి.గిరిబాబు, తెలంగాణ బ్యూరో చీఫ్ సాదేవయ్య, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో చీఫ్ రాజ వర్ధన్ రెడ్డి, తెలంగాణ ప్రాంతానికి చెందిన వివిధ జిల్లాల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాళ్లతో దాడిచేసి..

అల్లుడిని చంపిన మామ



నవతెలంగాణ - ఉండవల్లి

అల్లుడిపై మామ రాళ్లతో దాడిచేసి చంపిన సంఘటన ఉండవల్లి మండలకేంద్రంలో చోటు చేసుకున్నది. తాగుడుకు బానిసైనా అల్లుడితో తన కూతురు సంసారం పాడైపోయిందని, బిడ్డ జీవితం సరి చేసుకునేందుకు ఇష్టం లేని అల్లునితో సంసారం చేయించుకోలేక ఎనిగిరి వెళ్లాలని మామ చెప్పడంతో అల్లుడు మారాయించడం వలన ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు సంతోష్ నగర్ చెందిన దేవేందర్ (38) సాయం త్రం వేళలో తన భార్య మహేశ్వరి కోసం వచ్చి కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. మాట మాట పెంచు కొని అల్లుడు దురుసుగా మాట్లాడడంతో అల్లుడు, మామ మధ్య ఘర్షణ తీవ్ర సాయికి చేరింది. దీంతో మామ రాళ్లతో దాడి చేయడంతో అల్లుడు మృతి చెందినట్లు వెల్లడించారు. ఉండవల్లి మండల కేంద్రంలోని వెంకటరమణ కాలనీ చెందిన మహేశ్వరితో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త తాగుడుకు బానిస కావడంతో కాపరం చేయలేక ఉండవల్లిలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఉంటుంది. ఈ తరుణంలో ఒక్కసారిగా మళ్లీ వచ్చి గొడవకు దిగడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. సమా చారం అందుకున్న పోలీసులు వెంటనే బంధువుల పరిశీల నిమిత్తం శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి, బంధువుల ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

ఆకాశాన్నంటిన.. కూరగాయలు ధరలు

- కంటతడిపెట్టిస్తున్న ఉల్లిధరలు
- కొని,తినలేని స్థితిలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు
- ధరలను నియంత్రించాలని సామాన్య, మధ్య తరగతి ప్రజల వేడుకోలు



గట్టు : సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామమాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం ఆకాశాన్నంటాయి. కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు వాటిని కొనుగోలుచేయని పరిస్థితి నెలకొంది. కూరగాయలు, ఉల్లిపాయల ధరల పెరుగడంతో ఏం కొనే టట్టు లేదు.. ఏం తినేటట్టు లేదనే పాట గుర్తుకు వస్తుందని సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో రూ.80ల వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధి లోనే ఉల్లిపాయలు, టమాట సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయని, డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది. అమాంతం పెరిగిపోయిన కూరగాయల ధరలు మే నెల మూడో వారంలో రూ.20లు పలికిన ఉల్లిపాయల ధరలు, ప్రస్తుతం రూ.50 రూపాయలకు చేరింది. టమాటా ధరలు కిలో రూ.50 రూపాయలకు పైనే పలు కుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకా యలతో పాటు ఆకుకూరల ధరలు అమాంతం పెరి గాయి. తెలంగాణ జనాభాకు ప్రతి ఏడాది 38.54 లక్షల టన్నుల కూర గాయలు అవసరమవుతాయి. తెలంగాణాలో డిమాండ్‌కు తగ్గటు కూరగాయల ఉత్పత్తి అయితే ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితి ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి రావడం కారణంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ధరలను నియంత్రించాలి..

నిత్యావసర వస్తువుల ధరలతో పాటు, కూరగాయల ధరలు కూడా పడుతున్న ధరాఘాతం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం కొండెక్కిన కూరగాయలు, ఉల్లిపాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు బక్రీద్

- ఈద్గాల ముస్తాబు

నవ తెలంగాణ - నర్వ


త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని ముస్లింలు ఈద్గాలు, మసీదుల దగ్గర ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖుర్బానీ ఇవ్వటం కోసం గొర్రెలు, మేకలు కొనుగోలు చేయటానికి ముస్లింలు పోటీ పడటంతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. ముస్లింలు జరుపుకునే పండుగల్లో బక్రీద్ ఒకటి.ఈ పండుగను ఈదుల్.. అజహా, ఈదుజ్జహా..బక్రీద్ అని కూడా అంటారు. ఈ సందర్భంగా ముస్లింలు ఖుర్బానీ ఇచ్చేందుకు గ్రామాల నుంచి హైదరాబాద్ సిటీకి గొర్రెలు,మేకలను భారీగా తరలించారు. మంగళవారం పండుగను నిర్వహించుకునేందుకు ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అల్-అజ్ హా లేదా ఈదుల్ అజ్ హా ఈదుజ్జుహా లేదా బఖర్ ఈద్ లేదా బక్రీదు. అల్లాహ్ ఆదేశాల ప్రకారం.. ఇబ్రాహీం ప్రవక్త కుమారుడైన ఇస్మాయీల్ను బలిఇవ్వడాని తీసుకెళ్ళే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచం లోని ముస్లింలు ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పండుగకు ప్రామాణికం ఖురాన్. ఇరాన్ లో ముస్లింలు దీనిని 3వ అతి ముఖ్యమైన పండుగగా జరుపుకొంటారు.ఈదుల్ ఫిత్ర్ రంజాన్ లో లాగ, బక్రీదు పండుగనాడు కూడా ప్రార్థనలు ఖుత్బా తో ప్రారంభమౌతుంది. ఇస్లామీయ కేలండర్ ప్రకారం.. 12వ నెల అయిన జుల్ హజ్జా 10వ తేదీన ఈ పం డుగ జరుపుకొంటారు. ఈ పండుగ 3 రోజుల పాటు జరుపుకుంటారు. ఈ నెలలోనే హజ్ తీర్థయాత్రగూడా చేస్తారు. ఈ యాత్రకు సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి వెళ్లి మస్జిద్-అల్-హరామ్ లోని కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేస్తారు. ఈ పండుగ రంజాన్ పండుగ జరిగిన 70 రోజుల తరువాత జరుపుకుంటారు. సంప్రదాయాలు ,సంస్కృతి.....స్త్రీలు, పురుషులూ, పెద్దలు, పిల్లలూ క్రొత్త బట్టలు ధరించడం, ఈద్ నమాజ్‌కు తయారు కావడం, ఈద్ గాహ్ లలో ఈద్ నమాజ్‌ను ఆచరించడం. ఖుర్బానీ ఇవ్వడం (పెంపుడు జంతువులు గొర్రె, మేక, ఎద్దు లేదా ఒంటె లను అల్లాహ్ మార్గమున ఇబ్రాహీం ప్రవక్త సంస్మణార్థం బలి ఇవ్వడం) . ఈ ఖుర్బానీ ఇవ్వబడిన మాంసము మూడు భాగాలు చేసి ఒక భాగము తమకొరకు ఉంచుకొని, రెండవభాగం చట్టాలకు స్నేహితులకునూ, మూడవభాగం పేదలకు పంచుతారు. ఖుర్బానీ మాంసమును ప్రజలకు పంచడం ఈ ఈద్ లోని భాగం. తక్బీర్ ను పఠిస్తూ ప్రార్థనలకు పోవడం రివాజు, ఇస్లాం విధివిధానాల్లో ఐదో విధానం అయిన హజ్(మక్కాయాత్ర) ఇదే రోజున మక్కాలో జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది ముస్లింలు మక్కా మసీదులోని కాబా దర్శనం చేసుకుంటారు.40 రోజుల హజ్‌యాత్రలో భాగంగా మక్కా, మదీనాల్లో నమాజు ఆచరిస్తూ.. సైతానుకు రాళ్ల వేసే ప్రక్రియలో పాల్గొంటూ దైవారాధనలో గడుపుతారు.





దాడులను నియంత్రించాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను



గట్టు : తెలంగాణ రాష్ట్రంలో దాడులు, హత్యలు ఎక్కువ అవుతు న్నాయని , వెంటనే వాటిని నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను అన్నారు. ఆది వారం విలేక రులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వం ఫ్రెండ్లీ పోలీస్ అని చెప్పి పోలీస్ అధికారులకు లాటి ఇవ్వకుండా స్నేహపూర్వకంగా ఉండాలని పోలీస్ వ్యవస్థకు ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. గొడవలు, హత్యలకు, మానభంగాలకు పాల్పడితే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. ఫ్రెండ్లీ పోలీస్ కారణంగా గొడవ పడి పోలీస్ స్టేషన్‌కి వెళ్లినా పోలీస్ స్టేషన్లో కొట్టరాదు..పోలీస్ స్టేషన్ లో తిట్ట రాదనే నిబంధనలు ఉండడంతో ప్రజల్లో గొడవలు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గొడవలకు హత్యలకు దారి తీసిన సమయంలో పోలీస్ వ్యవస్థ తప్పు చేసిన వారికి శిక్షపడాలి.. ఈ ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజల్లో అది లేకుండా పోవడంతో గొడవలు, హత్యలు ,దౌర్జన్యాలు , మానభంగాలు, వంటివి రాష్ట్రంలో పెరిగిపో తున్నాయని అన్నారు. గొడవలు హత్యలు , దౌర్జన్యాలు, వేధింపుల వంటి వాటిని నియంత్రించే విధంగా పోలీస్ వ్యవస్థకు అధికారం ఇచ్చినట్టయితేనే రాష్ట్రంలో ఘర్షణలు చోటుచేసుకోకుండా ఉండే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.